తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 12-5-2025 పేజీ :-20


## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల పార్టీ నాయకులు

**ధారూర్ మే 11(ప్రజా జ్యోతి):** ఆదివారం నాడు మండల పరిధిలోని నాగసముందర్ గ్రామనికి చెందిన రిటైర్డ్ ఎస్ఐ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,పిఎసిఎస్ డైరెక్టర్ ధాం పద్మమ్మ శివకుమార్ కుమారుడు పవన్ కుమార్ వివాహానికి హాజరైన మండల బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే,వేణుగోపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చెర్మెన్లు సంతోష్ కుమార్,రాములు,మాజీ సర్పంచ్ అనంతయ్య,పార్టీ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.



## అనుమతి లేకుండా మద్యం వినియోగం..

### ఫంక్షన్‌హాల్‌పై డీటీఎఫ్ పోలీసుల దాడులు రూ.4లక్షల నాన్ డ్యూటీపెయిడ్ లికర్ పట్టివేత



నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన మద్యాన్ని వినియోగించడమే కాకుండా ఆబ్కారీ అనుమతి లేకుండా విందులో పెద్ద ఎత్తున మద్యం వినియోగించిన ఒక ఫంక్షన్‌హాల్‌పై శంషాబాద్ డీటీఎఫ్ పోలీసులు దాడులు జరిపారు. ఈదాడుల్లో రూ. 4లక్షల విలువ చేసే 64ఎన్‌డీపీఎల్ మద్యం సీసాలు, 3డ్యూటీపెయిడ్ మద్యం సీసాలు, కార్టన్ బీర్ సీసాలను సీజ్ చేశారు. డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కథనం ప్రకారం...మొయినాబాద్‌లోని గోలమారి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఒక విందులో నిర్వాహకులు ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా పెద్ద ఎత్తున మద్యం అతిథులకు సరఫరా చేశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఆబ్కారీ డీటీఎఫ్ బృందం సదరు ఫంక్షన్‌హాల్‌పై దాడులు జరపగా నిర్వాహకులు అనుమతి తీసుకోకపోవడమే కాకుండా అక్కడ వినియోగిస్తున్న మద్యం కూడా ఇతర రాష్ట్రాలకు చెందిన నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌గా తేలింది. దీంతో డీటీఎఫ్ పోలీసులు ఢిల్లీకి చెందిన 60 బ్లాక్ లేబుల్ మద్యం బాటిళ్లు, గోవాకు చెందిన 4 బాటిళ్లు, తెలంగాణకు చెందిన 3 లికర్లు బాటిళ్లు, 12 బీర్ బాటిళ్లను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. అంతేకాకుండా నాన్‌డ్యూటీపెయిడ్ మద్యం వినియోగించిన వ్యక్తితో పాటు ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి లైసెన్స్ లేకుండానే ఫంక్షన్‌హాల్‌లో మద్యం వినియోగానికి అనుమతి ఇచ్చిన ఫంక్షన్‌హాల్ నిర్వాహకుడిపై కూడా కేసు నమోదు చేసినట్లు శంషాబా ద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ తెలిపారు.



## రాష్ట్రంలో నేడు, రేపు వర్షాలు


### రేపు దక్షిణ అండమాన్‌కు నైరుతి రుతు పవనాలు

హైదరాబాద్, :రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో సోమ, మంగళవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో అత్యధికంగా 6, పెద్దపల్లిలో 2.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది.

## డబ్బు కొట్టు.. సిలిండర్ పట్టు

### అంగట్లో సరుకులాగా సబ్సిడీ సిలిండర్లు

- పాత ఇనుము షాపుల్లో యథేచ్ఛగా విక్రయాలు
- తనిఖీలు నిర్వహించని అధికారులు
- ఏజెన్సీలపై చర్యలు శూన్యం
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులు
- జడ్చర్లలో జోరుగా బ్లాక్ మార్కెట్లో సిలిండర్ల వినియోగాలు




**జడ్చర్ల పట్టణంలో డొమెస్టిక్ సిలిండర్ల** అక్రమ వ్యాపారం జోరుగా సాగుతోంది.. పేదలకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుండడంతో వాటిని ఆసరాగా చేసుకొని హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు కమర్షియల్ సిలిండర్లకు బదులుగా డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సివిల్ సప్లై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

11లో

## గ్రామాలలో మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- ప్రజల సాకర్యం కోసం ప్రజా ప్రభుత్వం చోరువా చూపాలి...?
- గతంలో మంజూరైన మూడు మీసేవ కేంద్రాలు ఎక్కడ...?
- నిరుద్యోగులకు కేటాయించాలని అంటున్న యువకులు...?

ధారూర్ మే 09(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని నాగసముందర్, నాగారం, మోమిన్ కలాన్ గ్రామలలో లో మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేయాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ప్రజలకు మీ సేవ అందుబాటులో లేక ఆన్లైన్ సేవలు చేసుకోవడానికి పది పది కిలోమీటర్ల ఉన్న మండల కేంద్రానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి,టీజీ ఆన్లైన్ సేవలు అప్లై చేసుకోవాలంటే ఈ ప్రాంతంలో మీ సేవ లేక ప్రజలు ఇబ్బందులు



## ఎంసెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి447వ ర్యాంకు సాధించిన అభినవ్ రెడ్డి

**-అభినవ్ రెడ్డిని అభినందించిన పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు**

**తాండూర్ మే 11 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చిట్టిఘణాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి కుమారుడు అభినవ్ రెడ్డి ఆదివారం విడుదలైన ఎంసెట్ ఇంజినీరింగ్ ఫలితాలలో రాష్ట్రస్థాయి 447 వ ర్యాంకు సాధించడం తో పలువురు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో ఎంపీసీ గ్రూప్ తో ఇంటర్ పూర్తి చేసిన అభినవ్ రెడ్డి ఇంజనీరింగ్ చదవాలనే కళ ను నేడు నిజం చేసి ఏకంగా రాష్ట్ర స్థాయి ర్యాంకు నే సొంతం చేసుకున్నాడు. వివరాల్లోకి యాలాల మండలం రాఘవపూర్ అనే ఓ పల్లెటూర్లో జన్మించిన అభినవ్ రెడ్డి పల్లెటూరు నుంచి రాష్ట్ర స్థాయిలో ఆణిముత్యంగా మెరిసాడు. ఈ సందర్భంగా అభినవ్ రెడ్డి తండ్రి తాండూర్ మండలం చిట్టి ఘణాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు నర్సిరెడ్డి మాట్లాడుతూ తన కుమారుడు అభినవ్ రెడ్డి చిన్నప్పటినుండే చదువులో ఎంతో ఉల్లాసంగా ఉత్తేజ పూరితంగా రానిస్తూ ఉన్నత స్థాయికి చేరాలనే పట్టుదలతో ముందుకు వెళ్లాడని చెప్పారు. అదే స్థాయిలో చదువుకున్న అభినవ్ రెడ్డి ఆ లక్ష్యాన్ని నేడు నిజం చేసి ఇంజనీరింగ్ కళాశాలలో అడుగు పెట్టబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. మా బాబుకు రాష్ట్ర స్థాయిలో 447వ ర్యాంకు రావడంతో సహ ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సైతం సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు.

## ఈనెల 14 నుంచి శ్రీ వీరభద్రేశ్వరస్వామి జాతర ఉత్సవాలు

**తాండూరు మే 11ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఈనెల 14 నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో వెల్లడించారు. వీరారెడ్డిపల్లి గ్రామమునందు ఎంతో మహిమాన్వితమై కొలువు తీరిన శ్రీ వీరభద్రేశ్వరస్వామి దేవాలయములో ప్రతి సంవత్సరం వలెనే ఈ సంవత్సరము కూడా వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమములో భాగంగా ఈ క్రింది కార్యక్రమాలు జరుపుటకు గ్రామ పెద్దలచే నిశ్చయించనైనదని ఆలయ అర్చకులు వెల్లడించారు.కార్యక్రమ వివరములు 14నస్వామివారికి ప్రత్యేక పూజలతో అభిషేకములు జరుపబడును అని చెప్పారు. మరుసటి రోజు 15న ఉదయం 5 గంటలకు స్వామివారి పల్లకిసేవ కార్యక్రమం వేద మంత్రాల సాక్షిగా జరుపబడునని చెప్పారు.ఉదయం 07-48 ని?లకు అగ్నిగుండ ప్రవేశం, తదుపరి 11-21 గంటలకు స్వాతినక్షత్రయుక్త కర్కాటక లగ్నమందు శ్రీ ఉమా మహేశ్వరుల కళ్యాణ మహోత్సవం జరుపుటకు నిశ్చయించడం జరిగిందన్నారు. తదుపరి భక్తులకు అన్నదానము సాయంత్రం 5-21 ని?లకు శ్రీ వీరభద్రే శ్వరస్వామివారి రథోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వీరారెడ్డిపల్లి గ్రామ ప్రజలు కోరారు.



## నేటి నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవాలు

**-నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**-జాతర ఉత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం**

**-ఈనెల 30న షిడే రథోత్సవ వేడుకలు**

**-వివరాలు వెల్లడించిన ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి**

**-దేవదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి శేఖర్ గౌడ్**



**తాండూర్ మే 11 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో కొలువు తీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ మాత జాతర మహోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి, దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి వచ్చే నెల జూన్ 11వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ మాత జాతర ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. ఇట్టి జాతర ఉత్సవాలు ప్రతి సంవత్సరం పౌర్ణమి రోజున మొదలై వచ్చే పౌర్ణమి వరకు జాతర ఉత్సవాలు జరుగుతాయని చెప్పారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకొని సమీపంలోని కర్ణాటక రాష్ట్రం తో పాటు తాండూరు కోడంగల్, ప్రాంతాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివస్తారని చెప్పారు. జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ముఖ్యంగా భక్తులకు మంచినీటి సౌకర్యం రాత్రి వేళలో బస చేసేందుకు ఆశ్రమంలో ఉండే భక్తులకు రక్షణగా వాలేటర్లతోపాటు దేవాలయ పరిసర ప్రాంతాలన్నీ కవరేజ్ అయ్యేటట్లు సీసీ కెమెరాల నిఘా నిరంతరంగా ఉండేలాగున జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా కరణ్ కోట్ పోలీసుల ద్వారా నెల రోజుల పాటు ఆలయ ప్రాంగణమంతా పోలీసుల నిఘాలో ఉంటుందన్నారు.వచ్చిన భక్తులు అమ్మవారికి బోనలతో నైవిద్యాలు సమర్పించేందుకు కొత్తగా పెళ్లైన నూతన దంపతులు, సంతానం కలగలేని దంపతులు, వివాహం కాని యువతులు అమ్మవారికి ప్రత్యేకంగా మొక్కులు సమర్పిస్తారు. కోరిన కోరికలు తీర్చే కొంగు భారంగా భావించే శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దర్శనం చేసుకోవడం అదృష్టం గా ఉంటుందని భక్తులు చెప్తున్నారు. అలాగే కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖులు, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, అమ్మవారిని దర్శించుకోనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెల్లడించారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, మే 11(ప్రజా జ్యోతి):** జిల్లాలో నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారుల సూచించారు. సోమవారం పరిగి, వికారాబాద్ లలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహా పర్యటనలో భాగంగా చేపట్టాల్సిన వివిధ అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఆదివారం మధ్యాహ్నం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలను వివరిస్తూ మొదటగా మంత్రి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పరిగి పట్టణ కేంద్రంలో వంద పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని అనంతరం మధ్యాహ్నం వికారాబాద్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య అధికారులతో ఆసుపత్రుల పనితీరు, సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభోత్సవం గావిస్తారని కలెక్టర్ తెలిపారు. టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





## క్రీడాకారులు ఉన్నత స్థాయికి రావాలి

**-విజేతలకు బహుమతులు అందజేసిన శంకర్ యాదవ్**

తాండూర్ మే 11 ప్రజా జ్యోతి :- తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో జరిగిన ప్రీమియర్ లీగ్ తొమ్మిదవ క్రికెట్ పోటీలు ఉత్సాహ భరితంగా సాగాయి. స్వర్గీయ శ్రీ చిన్నెలి శ్రీనివాస్ యాదవ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన చిన్నెలి అమల, శ్రీనివాస్ యాదవ్, అరవింద్ యాదవ్, ఐశ్వర్య యాదవ్ ల సమక్షంలో ఈ క్రికెట్ పోటీలను నిర్వహించారు.ఇట్టి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా చెంగోల్ గ్రామానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి భావనోళ శంకర్ యాదవ్ పాల్గొన్నారు. ఇట్టి క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను అందచేశారు. మొదటి స్థానాన్ని చెంగోల్ బ్లూ టీమ్ సొంతం చేసుకోగా చెంగోల్ ఎల్లో టీమ్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన క్రీడాకారులు మరింతగా రాణించి జాతీయస్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి,కందుకూరి రాజ్ కుమార్ , మనోహర్ యాదవ్ ,బంటు మల్లప్ప,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గౌడి రాములు యాదవ్, పోచయ్యా ,సురేష్,రమేష్,వెంకట్ రెడ్డి,లాలూ, సలీం,రవి, శేఖర్,శ్రీను,నరేష్,వివేకానంద యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## తల్లి క్రమశిక్షణ నైతిక విలువలు నేర్పిస్తుంది

**కంటోన్మెంట్/ సికింద్రాబాద్ మే 11 (ప్రజా జ్యోతి):** ప్రతి తల్లి తమ బిడ్డకు ప్రేమ , సంరక్షణ క్రమశిక్షణ నైతిక విలువలు నేర్పిస్తుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు జంపన విద్యావతి అన్నారు. మథర్స్ డే సందర్భంగా న్యూ సిటీ కాలనీలోని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ విద్యావతి నివాసంలో వేడుకలు జరిగాయి. కుటుంబ సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మనుమలు రిషిత్. చెర్రీ తమ మథర్స్ తో పాటు నానమ్మ అమ్మమ్మకు శుభాకాంక్షలు తెల్పి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో జంపన విద్యావతి. లావణ్య పాల్గొన్నారు.

## డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనది..!

- మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, మే 11(ప్రజాజ్యోతి):** డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ఆదివారం లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ రాంరాజ్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. డాక్టర్ ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. అన్ని వ్యాధులకు ఉచిత మందులతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపీటీసీ లు కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, బుచ్చయ్య, సాములయ్య, కాంగ్రెస్ నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బిజెపి జనరల్ సెక్రటరీ వివాహ వేడుకలు

**రాయికోడ్ మే 11 (ప్రజాజ్యోతి) :** రాయికోడ్ మండల బిజెపి జనరల్ సెక్రటరీ నర్సింలు వివాహం ఆదివారం నాడు శ్రీ వీరభద్రేశ్వర కళ్యాణ మండపంలో వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శ్రీనివాస్, నర్సింలు, జీవన్, రామ్ రెడ్డి, బోర్వెల్ బాబు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, బంధువులు, కార్యకర్తలుపాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి
- ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుకే రామస్వామి



**చేవెళ్ల మే 11(ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అతిథి గృహం వద్ద ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వద్ద సత్యనారాయణ అధ్యక్షతన మే 20 వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడి మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను పెట్టుబడి దారి వర్గానికి కొమ్ము కాస్తూ నాలుగు కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని దినాలను సాధించుకున్న కార్మికులకు మోడీ ప్రభుత్వం 12 గంటల పని దినాలను తీసుకువస్తున్నారని దీనిని కార్మిక వర్గం ప్రతి ఘటించాలని కార్మికులకు సూచించారు. ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని పెరుగుతున్న ఆదిక ధరలను అదుపు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 20 వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెను కార్మికులు కర్షకులు ప్రజలు రైతులు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు శివ, దప్పు శివయ్య, గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, బిజిసి జిల్లా కార్యవర్గ సభ్యుడు జె శ్రీనివాస్, ఏఐటియూసి జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల, మీనాక్షి మరియు కార్మికులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యల పరిష్కారమే నా ధ్యేయం



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ మే 11 (ప్రజా జ్యోతి) :** వార్డు 2 రసూల్ పుర ఏరియా నారాయణ జోపిడి డబుల్ బెడ్ రూమ్ ప్రాంత వాసులు కాలనీ అధ్యక్షులు గఫార్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది ఆదివారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతంలో నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేపించాలని కోరారు. 296 కుటుంబాలకు ఈ ఇళ్ల నిర్మాణం పూర్తయితే ఎంతో మేలు జరుగుతుందని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, ఎమ్మెల్యే చొరవచూపి అధికారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యను కూలంకుషంగా విన్న ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడతానని, అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి సాధించి త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చూస్తానని, కాలనీవాసులు అధైర్య పడవద్దని, ఇదే కాకుండా నియోజకవర్గంలో ఎక్కడ పెండింగ్ పనులు ఉన్నా వాటిని పూర్తి చేపించే బాధ్యత తనదని వారికి తెలిపారు

# సిఆర్ ఫౌండేషన్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, మే 11 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని లోని సిఆర్ ఫౌండేషన్‌లో చంద్ర రాజేశ్వరరావు పాలీ క్లినిక్ %ద% రోటరీ ప్రోలిఫిక్స్ డయాగ్నస్టిక్ సెంటర్, జయంతి హాస్పిటల్స్ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను సిఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ, జనరల్ సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి,కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ పి జె చంద్ర శేఖర్ రావు,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. సిఆర్ ఫౌండేషన్ సామాజిక సేవలను కొనియా డారు. వైద్యులు నిర్వాహకుల నిస్వార్ధ సేవను ప్రశంసించారు. పేదలకు ఆరోగ్య సంరక్షణ అందించడంలో ఇటువంటి చొరవల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.వైద్య నిపుణుల అంకితభావం కరుణను గుర్తించారు. సమాజంలో చురుకుగా ఉండాలని చెప్పారు. జీవనశైలి సంబంధిత వ్యాధుల పెరుగుతున్న ప్రాబల్యాన్ని ఎత్తిచూపుతూ,అవగాహన,నివారణ చర్యల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.ఈ శిబిరం సమీపంలోని తక్కువ ఆదాయ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 300 మంది రోగులకు, వృద్ధాశ్రమ వాసులకు ఉచిత రోగనిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. నిష్ణాతులైన వైద్యులు ఉచిత సంప్రదింపులు జరిపి వారికి తగిన వైద్య సలహాలందించడం జరిగింది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ ఉచిత శిబిరంలో చక్కెర పరీక్షలు, హిమోగ్లోబిన్,లిపిడ్ ప్రొఫైల్, మూత్రపిండ పనితీరు పరీక్షలు పల్మనరీ ఫంక్షన్ పరీక్షలు వంటి ఉచిత రక్త పరీక్షలు అందించబడ్డాయి.రోగులు జనరల్ మెడిసిన్, గైనకాలజీ, దంత సంరక్షణ, ఆర్థోపెడిక్స్,కార్డియాలజీ, ఆప్తాల్మాలజీ, ఈ ఎన్ టి,కంటి సంరక్షణ, గ్యాస్ట్రోఎంటరాలజీ హోమియోపతి నిపుణుల నుండి సంప్రదింపులు పొందారు.ఈ కార్యక్రమంలో సిఆర్ పాలీ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ రజని, సిఆర్ పాలీక్లినిక్ సలహాదారు డాక్టర్ బి.రంగా రెడ్డి,విజయ లక్ష్మి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ అధ్యక్షులు డాక్టర్ టి.సురేష్ బాబు, డాక్టర్ శరత్ చంద్ర (కార్డియాలజిస్ట్, జయంతి హాస్పిటల్స్), సిఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కంభంపాటి అజయ్ మరియు హోమ్ ఫర్ ఏజ్డ్, ఎన్ ఆర్ ఆర్ రీసెర్చ్ సెంటర్, మహిళా సేవా కేంద్రం సభ్యులుబీ కనెక్ట్ డయాగ్నోస్టిక్స్, ఎంఏఏ, ఈఎన్ టి హాస్పిటల్స్ మరియు హీలియోస్ నుండి వాలంటీర్లు సహా అనేక మంది ప్రముఖ వ్యక్తులు ఈ కార్యక్రమానికి తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామములో కూచిపూడి నృత్య ప్రదర్శనలు

**శేరిలింగంపల్లి, మే 11 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. మొట్టమొదటగా కుమారి సాత్విక రెడ్డి కూచిపూడి నృత్య ప్రదర్శనలో సరస్వతి స్తుతి, ఓంకారకారిని, పాదసేవనం అంశాలను ప్రదర్శించి మెప్పించారు.తరువాత శ్రావ్య బండారు శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భజమానస విఘ్నేశ్వర, మహాగణపతిమ్, తీరు తీరు జవరాల, పరమ పురుషుడు, చిన్ని శివు, ముద్దుగారే యశోద, నవరసములది నళినాక్షి, ఒకపరికొకపరి, మధురానగరిలో,రామ్ భజన,వగలాడి మాటలకు, దశావతర శబ్దం,మంగళం అంశాలను భవ్య,నిత్య, పవన్ శ్రీజ,అనైక, సహస్ర, ఋువనా,గురు శ్రావ్య బండారు లు ప్రదర్శించి మెప్పించారు.

## ఘనంగా ఎస్ ఎన్ మెడికల్ షాప్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఎల్బీనగర్ హయత్ నగర్ లోని ఉషోదయ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్ ఎన్ మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఎస్ ఎన్ మెడికల్ యాజమాన్యం సాయి కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతి మెడిసిన్ మీద 20 శాతం తగ్గింపు ఇవ్వనున్నామని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో బీజెపి మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ బండారి భాస్కర్ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్ నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## భూ వివాదంలో పలువురు వ్యక్తులకు రిమాండ్

**యాచారం, మే 11 (ప్రజాజ్యోతి):** భూ వివాదంలో తలెత్తిన తగాదాలతో పలువురు వ్యక్తుల్ని రిమాండ్ కు తరలించినట్లు ఠాణా సిఐ నందీశ్వర్ రెడ్డి ఆదివారం తెలిపారు. మీసాల తండాలో ఈ సంఘటన జరిగింది, నేనావత్ భాస్కర్ అతని కుటుంబ సభ్యులు మంథన్‌గౌరెల్లి రెవెన్యూ డివిజన్‌లో సర్వే నంబర్ 44లో ఈ నెల 6న పొలంలో పనులను నిర్వహిస్తున్నారు. అయితే ఈ క్రమంలో భాస్కర్ కుటుంబ సభ్యులపై కర్రలు, రాళ్లు, ఇనుప రాడ్లతో కొందరు దాడులకు పాల్పడ్డారు. దాడుల్లో ముగ్గురు కుటుంబ సభ్యులు గాయపడ్డారు, వీరిలో నేనేవాత్ రాకేష్ (23), నేనేవాత్ పవన్ (28), నేనేవాత్ రాంజీ (55) తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స కోసం మొదట యాచారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కామినేని ఆసుపత్రికి తరలించారు. భూ వివాదంలో తలెత్తిన తగాదాలుగా గుర్తించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దాడులకు పాల్పడ్డ సుధాకర్, పుల్య, గోవింద్, జైపాల్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించినట్లు స్పష్టం చేశారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎమ్మెల్యే వీర్లపల్లి అభినందనలు



**నందిగామ, మే 11(ప్రజాజ్యోతి):** నందిగామ మండలం చేగూర్ గ్రామంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఘనంగా సత్కరించారు. నందిగామ మండలంలో టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్వేత, రిషికలను, చేగురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పల్లవి, ఇందు, మీనాక్షిలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన వైష్ణవిని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వారి ఉన్నత చదువులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ప్రతి విద్యార్థినీ అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగ నర్సిమ, కొమ్ము కృష్ణ, దేపల్లి కుమార్, మాజీ ప్రధానోపాధ్యాయులు రాజు రెడ్డి, పసుల బుచ్చయ్య, మాజీ సర్పంచ్ వీరేందర్, సాములయ్య, గొర్లపల్లి అంజయ్య, మంకాల శ్రీశైలం, ఆవుల శివ, సాలయ్య, శ్రవణ్, భాస్కర్, వేణు, పచ్చే శ్రీశైలం, రవితేజ, గ్రామ అధ్యక్షులు రాజశేఖర్ , ఖలీద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ చారి , పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్మయ మిషన్ హైదరాబాదు సాక్షిరూపానంద స్వామిజీ చేతుల మీదుగా తందనాన



**శేరిలింగంపల్లి,మే 11 (ప్రజాజ్యోతి):** అన్నమాచార్య జయంతిని పురస్కరించుకొని అన్నమాచార్య భావన వాహిని (ఏబీవీ) ఆధ్వర్యంలో 'తందనాన' పేరుతో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ అన్నమాచార్య సంగీత పోటీలను చిన్మయ మిషన్ హైదరాబాదు సాక్షిరూపానంద స్వామిజీ హైటెక్స్ దారిలో ఉన్న అన్నమయ్యపురంలో లాంఛనంగా ప్రారంభించారు. ప్రత్యేక అతిథిగా మార్గదర్శి చిట్ఫండ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ విచ్చేశారు.ఈ ఏడాది అన్నమాచార్య 617వ జయంతి. ఈ సందర్భంగా అన్నమాచార్య భావన వాహిని విద్యార్థులు అన్నమాచార్య సంకీర్తనలతో ఆధ్యాత్మిక శోభను ఉట్టిపడేలా చేశారు. ఈ సందర్భంగా అన్నమాచార్య భావన వాహిని (ఏబీవీ) వ్యవస్థాపక అధ్యక్షురాలు పద్మశ్రీ డాక్టర్ శోభారాజు మాట్లాడుతూ... ఈ పోటీలు అంతర్జాతీయ స్థాయిలో సంగీత ప్రియులకు ఒక వేదికను అందించనుందని తెలిపారు. ఈ పోటీలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులు పాల్గొనవచ్చన్నారు. అన్నమయ్య కీర్తనలు ఆలపించడం ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించవచ్చని చెప్పారు. ఈ పోటీలను మూడు విభాగాలుగా విభజించామన్నారు. సబ్ జూనియర్ 6 సంవత్సరాల లోపు, జూనియర్ 7 నుంచి 15 సంవత్సరాల మధ్య, సీనియర్ 16 సంవత్సరాలు, ఆపై ఉన్న వారు అన్నారు. ఆగస్టు 31వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. గ్రాండ్ ఫినాలే హైదరాబాద్లోని అన్నమయ్యపురంలో అక్టోబర్ 8వ తేదీన జరగనుందన్నారు. బహుమతుల ప్రదానోత్సవం, అన్నమాచార్య కీర్తనల సాంస్కృతిక వేడుక అమరావతిలో నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారని చెప్పారు. ప్రముఖ వ్యక్తులు, సంగీత ప్రియులతో కూడిన ప్యానల్ పోటీలో పాల్గొనే వారిని పరిశీలిస్తుందన్నారు. ఆన్లైన్ ఓటింగ్ విధానం తమకు ఇష్టమైన వారికి మద్దతుగా నిలవడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య భావన వాహిని (ఏబీవీ) నిర్వాహక ట్రస్టీ డాక్టర్ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో గుప్త నిధుల కోసమని మట్టి తవ్వకాలు



**ఈ త్రవ్వకాలు గుప్తనిధుల కోసమనీ గ్రామస్తుల అనుమానం**



**లికేశంపేట మే 11 (ప్రజా జ్యోతి )ప్రతినిధి :** గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళలో గత రెండు రోజుల క్రితం మట్టి తవ్వకాలు జరపడంతో గుప్త నిధుల కోసం జరిపినట్లు గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని అల్వాల గ్రామ సమీపంలోనీ వేముల నర్వ వెళ్లే రహదారి పక్కన బీరప్ప స్వామి గుడి . ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాల క్రితం గుప్త నిధులు ఉన్నాయని తవ్వకాలు చేపట్టిన సంఘటనలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. గత రెండు మూడు రోజుల క్రితం అదే ప్రాంతంలో మళ్ళీ మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు అన్నవాళ్లు కనిపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో పూజలు చేసి గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు






# భారతీయ సాంప్రదాయంలో తల్లికి ప్రత్యేకమైన రోజు లేదు

- పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్
- గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మాతృదినోత్సవం

**హైదరాబాద్, మే 11 (ప్రజా జ్యోతి) :** భారతీయ సాంప్రదాయంలో తల్లికి అంటూ ప్రత్యేకమైన రోజు లేదని అనునిత్యం మాతృ మూర్తిని పూజనీయులుగా భావించాలి అనే సంస్కారం మనది అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. ఆదివారం రవీంద్రభారతి ప్రధాన వేదికపై గ్లోబల్ ఈవెంట్స్ నిర్వహణలో అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా 'మా తుజ్జే సలాం-అమ్మా నీకు వందనం' శీర్షికన నృత్య సంగీత ప్రదర్శన జరిగింది. నాట్య గురువులు హర్షిణీ శ్రీనివాస్, కాసుల ఐశ్వర్య, రేణుక, సంస్కృతి, చంద్రికమీనాక్షిలకు చెందిన శిష్య బృందం సుమారు రెండు వందల మంది వాగ్గేయ కారుల కీర్తనలతో చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు గురువులు మార్గ దర్శకులుగా ఉత్తమ సంస్కారం పిల్లలకు నేర్పాలనీ చెప్పారు. ఈ సంగీత నృత్య ప్రదర్శనలు రైజింగ్ స్టార్స్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదుకెక్కినట్లు భారత్ వరల్డ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు లయన్ కెవి.రమణారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి మాల్యాద్రి, నటుడు కిరణ్ కుమార్, పారిశ్రామిక వేత్త చకిలం సుధాకర్, టీవీ నటి నైనిష రాయ్, మమతలతో పాటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి దేవాలయ స్లాబ్ పనులు ప్రారంభం

**యాచారం, మే 11 (ప్రజాజ్యోతి):** మానవాళికి మానసిక ప్రశాంతతను చేకూర్చడంలో దేవాలయాలు మరింతగా దోహదపడతాయని మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ బందె మహేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కుర్మిద్దలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆదివారం దేవాలయ కమిటీ చైర్మన్ బందె మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి ఆలయ స్లాబ్ పనులు ప్రారంభించారు. మానవ ఆధ్యాత్మిక జీవితానికి ఆలయాలో నిలయాలని ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావం పెంపొందించడంలో ఆలయాలు ముందుంటాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు మరింత సహకారం అందించేలా ముందుకు రావాలని కోరారు.స్లాబ్ దాత కుమార రాజు, అర్చకులు రామాచారి, మాజీ ఉప సర్పంచ్ నరసింహా, నక్క నరసింహా, దేవాలయ కమిటీ సభ్యులు జంగిలి రమేష్, ప్రవీణ్ రెడ్డి, కామేటి అంజయ్య, బాలనరసిహ్మా, పోలోజు కుమార చారి, మల్పాపురం శివశంకర్, గొట్టె మల్లేశ్ యాదవ్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని కాపాడటమే మన లక్ష్యం

-ప్రపంచ పర్యావరణ సంస్థను అభినందించిన పుదుచ్చేరి

**హైదరాబాద్, మే 11 (ప్రజా జ్యోతి) :** పర్యావరణాన్ని కాపాడటమే మన లక్ష్యం అని, పర్యావరణ జీవజాతి సంరక్షణ కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కార్యక్ర మాలను పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి అభినందించారని ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర తెలిపారు. ఇటీవల పుదుచ్చేరిలో పర్యావరణం అంశంపై సీఎంను వారి నివాసంలో కలిసి పర్యావరణంపై చర్చించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో పుదుచ్చేరి కేంద్రపాలిత రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ అనుకూలమైన ప్రదేశంగా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారని చెప్పారు. పర్యా వరణ పరిరక్షణపై ప్రపంచంలో ఏ సంస్థ చేయలేని విధంగా లక్షలాది మొక్కలు నాటుతూ వేలాది కార్యక్రమాలు నిర్వహించినట్లు సిహెచ్.భద్ర తెలిపారు. భూమి మీద జీవజాతిని, వృక్షజాతిని, మానవజాతిని, జంతు జాతిని, జీవవైవిధ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ చేపట్టిన కార్యక్రమాలు సీఎం అభినందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా పుదుచ్చేరి ప్రభుత్వం పర్యావరణ సంబంధించిన కార్యక్రమాలను చేపడుతుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రంగస్వామి చెప్పారని భద్ర వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రికగ్నైజేషన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ గౌరవ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ, ఫైలింగ్ ఇండియా సంస్థ చైర్మన్ చల్లూరి శ్రీనివాస్, పర్యా వరణ సంస్థ పాండిచ్చేరి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సురేష్, ప్రధాన కార్యదర్శి నిఖిల్, కోశాధికారి రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# 18న కొల్లాపూర్ లో రిలేనిరహార దీక్షను విజయవంతం చేయాలి

- బీసీ జనచైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా.దాసరి అజయ్ కుమార్ యాదవ్
- 42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేసి 9వ షెడ్యూల్ చేర్చాలి
- బీసీ కులాలు సమాలోచనలు, గ్రామాలలో బీసీ ఉద్యమం ప్రారంభం

**హైదరాబాద్, మే 11 (ప్రజా జ్యోతి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా బిజేనేపల్లి మండలం సల్కార్ పేట్ గ్రామంలో బీసీ కులాలు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆశయ సాధన సమితి జేఏసీ రాష్ట్ర ముఖ్య నాయకులు శివార్చక విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలుపరిచే వరకు గ్రామాలల్లో ఉద్యమం చేపడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. గ్రామాలలో బీసీ కులాలన్నీ ఏకతాటిపై కొచ్చి నలభై రెండు శాతం రిజర్వేషన్లను అమలు చేసే వరకు పోరాటం చేయాలని బీసీ కులాలకు పిలుపునిచ్చారు. గ్రామాలలో బీసీ కులాలన్నీ సమ ఆలోచనలు చేస్తున్నాయన్నారు. ఈనెల 18వ తేదీన 42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ నియోజకవర్గం కేంద్రంలో బీసీ కులాలతో రిలే నిరాహార దీక్ష చేపడుతున్నామన్నారు. రిలే నిరాహార దీక్షను బీసీ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ రాములు, ఆంజనేయులు ముదిరాజ్, శివ వాల్మీకి, మైబుస్ యాదవ్, భగవంతు యాదవ్, శ్రీశైలం, బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమర జవాన్లు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు శ్రద్ధాంజలి

**హైదరాబాద్, మే 11 (ప్రజా జ్యోతి) :** సైనికుల సాహసంతోనే భారతదేశం ఎంతో పటిష్టంగా, సురక్షితంగా ఉందని ఓల్డ్ సిటీ వాకర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.ఉమేష్ గౌడ్ అన్నారు. పాక్ భారత్ దేశాల మధ్య జరిగిన యుద్ధంలో 14 మంది పాక్ సైనికులను చంపిన తెలుగు జవాన్ అమరవీరులు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు 2 నిముషాలు మౌనం పాటించి జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. సైనికులకు వెన్ను దన్నుగా ఉండాలని అమెరికా పర్యటనలో ఉన్న అసోసియేషన్ ముఖ్య సలహాదారు, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ తన సందేశాన్ని పంపారు. ఆర్య సమాజ్ ప్రచార కార్యదర్శి, జాతీయ యోగ గురువు ఎస్.రామకృష్ణశాస్త్రి అమరవీరుల జవాన్లపై శాంతి గేయాలను పాడారు. ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ టి.నరేందర్ రెడ్డి, కె.రఘు, బి.శేఖర్, ఎం.కిరణ్ చారి, ఎస్.సురేందర్, బి.ఆంజనేయులు చారి, ఎం.శశిధర్ చారి, బి.వెంకటేష్, విజయ్ కుమార్, రాజ ప్రభు, బాక్సింగ్ కోచ్ ప్రతాప్, ప్రదీప్ పాల్గొన్నారు.





# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాను

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సేవలో ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే11:** మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మన్యంకొండ దగ్గర కొలువైన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరిపైనా స్వామి వారి అనుగ్రహం మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే గారితో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**జడ్చర్ల మే 11 ప్రజా జ్యోతి:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ వారి సహకారంతో బిగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంపును స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవ చేయాలనే ఉద్దేశంతో శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారు బిగ్ టీవీ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు మీడియా రంగంలో బిగ్ టీవీ ఛానల్ సామాజిక సేవ కోసం వైద్యశిబిరంలో పాలుపంచుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో 139 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారని శిబిరం నిర్వాహకులు తెలిపారు కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్ప లత, పొలాది రామ్మోహన్ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్స్టార్ రెసిడెన్సీలో మాతృ దినోత్సవ సంబరాలు

- ఎన్ని యుగాలు మారినా, ఎన్ని తరాలు దాటిన అమ్మ ప్రేమ మాధుర్యం మారదు
- అమ్మను కొనియాడిన టీఎస్స్టార్ రెసిడెన్సి ప్రెసిడెంట్ రాకేష్ పటేల్

**కూకట్ పల్లి, మే 11 (ప్రజా జ్యోతి) :** ఎన్ని యుగాలు మారిన ఎన్ని తరాలు దాటిన అమ్మ ప్రేమ లోని మాధుర్యం ఏమాత్రం తగ్గదని ఇప్ప రాకేష్ పటేల్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ డివిజన్ పరిధిలోని టీఎస్స్టార్ రెసిడెన్సి లో ప్రెసిడెంట్ రాకేష్ పటేల్ , వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ గౌడ్, ఆధ్వర్యంలో మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ రాకేష్ మాట్లాడుతూ అమ్మ ఈ సృష్టిలో తీయ్యని పదమని, వెలకట్టలేని ప్రేమకు, అపూర్వమైన బంధానికి ప్రతిరూపమని కొనియాడారు. మాతృమూర్తులందరికీ ఆయన మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాతృమూర్తుల గొప్పతనాన్ని వివరిస్తూ ఆయన మరిన్ని విషయాలు పంచుకున్నారు. "అమ్మ అమితమైన ప్రేమను, అంతులేని అనురాగాన్ని పంచుతుంది, ఆమె అలుపెరుగని ఓర్పుతో ఉంటుంది, ఒక అద్భుతమైన స్నేహితురాలు, అపురూపమైన కావ్యం, అరుదైన రూపం" అని ఆయన అన్నారు. గుడిలేని దైవంగా, కల్మషం లేని ప్రేమగా, అమృతం కన్నా తియ్యనైన పలుకుగా అమ్మను అభివర్ణించారు. స్వచ్ఛమైన ప్రేమకు



ప్రతిరూపంగా, ఆప్యాయత, అనురాగాలకు చిరునామాగా అమ్మ నిలుస్తుందని ఆయన తెలిపారు. ఎన్ని యుగాలు మారినా, ఎన్ని తరాలు దాటినా అమ్మ ప్రేమ మాధుర్యం మారదని ఆయన స్పష్టం చేశారు. ప్రాణం పోసిన దేవుడు కంటికి కనబడకుండా ఉండొచ్చేమో కానీ, తన ప్రాణం పణంగా పెట్టి జన్మనిచ్చిన తల్లి మాత్రం తన ప్రాణం ఉన్నంత వరకు బిడ్డ కోసం తపిస్తూనే ఉంటుందని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాధవ రావు, రమణ, రవీందర్ రెడ్డి, వేణు మాధవ్, రవీందర్ బాబు, చైతన్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే సార్వత్రిక సమ్మె,గ్రామీణ బందును జయప్రదం చేయండి:అఖిలభారత ఐక్య రైతు సంఘం




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే11:** ఆదివారం రోజు అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం (భగత్ సింగ్ భవన్) లో సంఘం అధ్యక్షులు భగవంతు అధ్యక్షతన సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యక్రమాలను కమిటీ చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలైన కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలు, నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లు, కార్మిక చట్టాల రద్దు చేసి, 4 లేబర్ కోడ్స్ ను తీసుకురావడాన్ని నిరసిస్తూ వాటి రద్దుకై రైతు,కార్మిక సంఘాల జాతీయస్థాయి పిలుపులో భాగంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 2014 కంటే ముందు బిజెపి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి వాటి అమలుపై మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతులను ధనవంతులుగా మారుస్తానని చెప్పారు. రైతులు తమ పంటలను నిలువ చేసుకొని మార్కెట్లో తమకు గిట్టుబాటు ధర వచ్చేటప్పుడు అమ్ముకునే వెసులుబాటు కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను లేకుండా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు గుదిబండగా మార్చారు. దేశ రైతాంగం కార్పొరేట్ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రహితంగా క్షమాపణ కోరుతూ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు అన్నారు. వీటి స్థానంలో దొడ్డిదారిన మళ్లీ కార్పొరేట్ అనుకూలమైనటువంటి నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లును ఆమోదింప చేసుకోవడం జరిగిందన్నారు. ఇది అమలు జరిగితే దేశ రైతాంగం వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాలను ఆశ్రయిస్తారన్నారు. దేశంలో దాదాపు 54 శాతం ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలో నట్టే విధంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకొని దేశ రైతాంగాన్ని తమ పండించిన పంటలకు మద్దతు ధరలు నిర్ణయిస్తూ గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి తమ పనిగంటలు తగ్గించుకోవడం, పని భద్రత , వారి శ్రమకు తగిన వేతనం, పని చేస్తున్న సందర్భంలో వస్తున్నటువంటి అనేక ఆటంకాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు అనుకూలమైనటువంటి లేబర్ కోడ్స్ ను తీసుకురావడం కార్మికుల హక్కులను కాలరాయడమేనన్నారు. కార్మిక, కర్షక,వ్యవసాయ కూలీల, అసంఘటిత కార్మిక ల నష్టం చేసే విధానాలకు వ్యతిరేకంగా జరిగే మే 20న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయుటకు మే 16, 17, 18న జిల్లాలోని 13 మండలాల్లో, 200 గ్రామాలలో కరపత్రాల ప్రచారం, వీధి మీటింగులు నిర్వహించి ప్రచారం చేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సమ్మెను కార్మికులు, రైతులు, ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణ, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, నారాయణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**రజక రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక**

**నాగర్ కర్నూల్, మే 11 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులు ఉచిత కరెంటు బిల్లులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక అన్నారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గోవిందు బాలస్వామి అధ్యక్షతన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజక వృత్తిదారులకు బ్యాంకుల్లో ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయలు ఇచ్చి వృత్తిని ప్రోత్సహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను గతంలో రెండు సార్లు కలిసి చెప్పడం జరిగింది సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిరుద్యోగ యువతకు మరియు వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, మండల అధ్యక్షులు, కొత్ర మల్లేష్,జిల్లా కార్యదర్శి సురేష్, రాములు,బొమ్మ కంటి సైదులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు

**నాగర్ కర్నూల్,మే 11 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ పట్టణం కొల్లాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల శ్రీ భక్త లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకం కుంకుమార్చనలు మరియు విశేష పూజలలో పాల్గొన్నారు.అనంతరం తీర్థ ప్రసాదాలు మరియు అన్న ప్రసాదమును స్వీకరించారు.సామూహిక కుంకు మార్చనలలో పాల్గొన్న వారికి గురు మాత కాశంశెట్టి విజయలక్ష్మి స్వామి వెండి లక్ష్మీదేవి నాణాన్ని బహుమతిగా ఇచ్చారు.భక్తులందరూ భక్తి శ్రద్ధలతో జయంతి వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని దేవాలయ కమిటీ వారు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం

**-ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలి**



**నాగర్ కర్నూల్, మే 11 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ సమీపంలోని ఏ బి సి మైదానంలో నెలరోజుల పాటు ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శిక్షణ శిబిరం ఇన్చార్జిలు మొహమ్మద్ మోసిన్,సతీష్ లు తెలిపారు.ఆసక్తి కలిగిన వారు %ష్ఉ.ష్ట్రఎష- ఎతీఅఎవ్ .శీతీస్త్ర% లింకు ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,ఇతర వివరాల కోసం 6302006138 నెంబర్ లో సంప్రదించాలని,ఈనెల మే 13వ, తేదీ ఉదయం 9:00 వరకు దరఖాస్తు చేసుకోవాలి అని వారు సూచించారు.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే వేసవి క్రికెట్ ఉచిత శిక్షణ శిబిరాలపై ప్రకటనలు కూడా జారీ చేయడం జరిగిందని ఈనెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం ప్రారంభం అవుతుందన్నారు.ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ మెలుకువలు నేర్చుకోవాలని మహమ్మద్ మోసిన్,సతీష్ తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రికెట్ అభిమానులను ఆయన కోరారు.గతంలో ఉమ్మడి జిల్లాకు మాత్రమే ఒక క్రికెట్ టీం ఉండేదని ప్రస్తుతం అన్ని జిల్లాలకు కొత్తగా క్రికెట్ టీం లను ఏర్పాటు చేయడంలో భాగంగా నాగర్కర్నూల్ జిల్లాకు కూడా ఒక టీం ను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.అన్ని జిల్లాలను కలుపుకొని ఆరు లీగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని,రాష్ట్రస్థాయిలో జట్ల ద్వారా ప్రతిభ కనబరిచిన వారిని క్రికెట్ అసోసియేషన్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

# త్వరలోనే జర్నలిస్టుల సమస్యలకు లైన్ క్లియర్

**నాగర్ కర్నూల్, మే 11 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని టియుజేడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి తెలిపారు.ఈ సందర్భంగా ఇటీవల ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ,ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ తో కూడిన బృందం హైదరాబాద్ లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నూతన అక్రిడేషన్ కార్డులు,ఇండ్ల స్థలాలు,గృహ నిర్మాణ వంటి పథకాలలో అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.జర్నలిస్టుల కుటుంబాలకు సంబంధించిన అనేక సమస్యలపై తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, మహబూబ్ నగర్, గద్వాలలో జర్నలిస్టులకు మొదటి, రెండవ విడత శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్థామని అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# బిఎస్పీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**నాగర్ కర్నూల్, మే 11 ప్రజా జ్యోతి బీ** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఎస్పీ పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అధ్యక్షతన జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశం లో నాగర్ కర్నూల్ అసెంబ్లీలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నూతన బూత్ కమిటీల నిర్మాణంపై మరియు మహనీయుల జాతర నిర్వహణపై చర్చించడం జరిగింది.జిల్లా కమిటీ కార్యదర్శిగా పంజుగుల శంకర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా సైదులు ఎన్నిక అయ్యారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్, బీసమోళ్ళ యోసేపు, చంద్రకంటి రామన్న, కృపానందం, రమేష్, కళ్యాణ్, బొల్లి కురుమయ్య,మల్లన్న బాలు,మడుపు నాగేష్, భాస్కర్,పాల్గొన్నారు.

# సన్మానం

**కొమురవెల్లి ప్రజాజ్యోతి:** మదర్స్ డే సందర్భంగా ఆదివారం కొమురవెల్లి శ్రీ బండారి మల్లికార్జున స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి అన్నపూర్ణ ని శాలువాతో సత్కరించారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్ కామెడీ రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్ పాల్గొన్నారు.వారు మాతృత్వ మహిమను కొనియాడుతూ, మహిళల ప్రాధాన్యతను గుర్తించాల్సిన అవసరం పై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.



# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన

**జహీరాబాద్, మే 11( ప్రజా జ్యోతి న్యూస్ ) :** మానవసేవయే మాధవసేవగా అదొక్కటే కాకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్నటువంటి మీడియా ఇప్పుడు ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని బిగ్ టీవీ అలాగే మన హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం జహీరాబాద్ పట్టణంలోని యం ఆర్ హెచ్ ఎస్ స్కూల్ ప్రాంగణంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఈ మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పట్టణంతో పాటు నలుమూలల గ్రామాల నుండి ఈ ఉచిత క్యాంపుకు ప్రజలు వచ్చి వారి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు కావలసిన షుగర్ టెస్ట్ ,బీపీ, ఈసీజీ, కంటి వైద్యలు, జెనరల్ ఫిజీషేన్ డాక్టర్ లు రోగులను పరీక్షించి ఉచిత మందులను అందజేశారు. అనంతరం రోగులు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్మించిన బిగ్ టీవీ యజమాన్యానికి అలాగే మన ఆస్పత్రి డాక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు మన హాస్పిటల్ వైద్య సిబ్బంది, అల్లీపూర్ జాతర నిర్వాహకులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.





చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 77వ కార్యక్రమం లో భాగంగా సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం చౌదరిపల్లి గ్రామం లో చింత వెంకటేశం రమ్య నిరుపేద కుటుంబం వీరు గౌరారం గ్రామం లో చింత వెంకటేశం ప్రైవేట్ కంపెనీ లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత నెల లో కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక వెంకటేశం చనిపోవడం జరిగింది వారికీ భార్య రమ్య. ఇద్దరు కుమారులు ఒక కూతురు కలరు. పెద్ద కుమారుడు ఒకటవ తరగతి చదువుతున్నారు..నిరుపేద పరిస్థితి వల్ల చెలిమి ఫౌండేషన్ దృష్టికి గుంటుకు శ్రీనివాస్ తెలుపగ. చింత వెంకటేశం కుటుంబానికి ఆర్థిక భరోసాగా 3500 రూపాయల నిత్యావసర సరుకులు మరియు 11500 రూపాయలు కలిపి మొత్తంగా 15000 రూపాయలు చెలిమి ఫౌండేషన్ ద్వారా సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్,కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్ , టెంటు నర్సింలు, ఇబ్రహీం, నాగపూరి రమేష్, గుర్రం తులసి దాస్,పిట్ల ఆంజనేయులు, జూపల్లి బాలకుమార్, పెద్దూరి శ్రీనివాస్,యాట ఆంజనేయులు, కార్యక్రమంలో పాల్గొన్నారు

## బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

**హుస్నాబాద్, మే 11 (ప్రజా జ్యోతి):**హుస్నాబాద్ మున్సిపల్ పట్టణంలోని మత్స్య కార్మిక సంఘ భవనంలో బిగ్ టీవీ, ఆర్వే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవేణి రమేష్ సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉదయం నుండే మెడికల్ క్యాంపు కు పెద్ద ఎత్తున తరలివచ్చి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వందకు పైగా క్యాంపుకు తరలివచ్చి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శేష శైలజ, ఆంకాలజీ డాక్టర్లు హరీష్ ధార, శ్రీనివాస తేజస్విని, గ్యాస్ట్రో సర్జికల్ డాక్టర్ ముక్తేశ్వర్ నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ కార్పొరేట్ వైద్య సేవలను హుస్నాబాద్ కు తీసుకొచ్చి సేవలు అందించడం అభినందనీయమన్నారు. కరోనా తర్వాత ప్రజల ఆరోగ్య పరిస్థితులు పూర్తిగా మారాయని, ఆరోగ్య పరీక్షలు పట్టణాల కెళ్ళి పరీక్షలు చేయించుకోవడం హుస్నాబాద్ లాంటి కరువు ప్రాంతాల్లోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ విధంగా ఉచిత వైద్య సేవలను ప్రజల దగ్గరికి తీసుకొచ్చి మూడుసార్లు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి పట్టణ ప్రజలకు వైద్య సేవలను ఉచితంగా సేవలు అందిస్తున్నందుకు బిగ్ టీవీ యాజమాన్యానికి, సహకరించిన డాక్టర్లు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు భత్తుల శంకర్ బాబు, మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు, నాయకులు కోమటి సత్యనారాయణ, ఎండి హసన్, సావుల రాజయ్య, బూరుగు కృష్ణస్వామి, అనంతస్వామి, గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేంద్ర చారి, అరుణ్, పాల్గొన్నారు.



## పాత్రికేయ మిత్రుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి.





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 11:** పాత్రికేయ మిత్రుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గత వారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నూతన కమిటీ ఏర్పాటు కోసం ఎన్నికలు జరిగాయి, ఈ ఎన్నికల్లో విజయం సాధించి, కొత్తగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి , శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ భవనం ఆధునీకరణ కోసం ఆర్ అండ్ బి అధికారులతో ఎస్టిమేట్స్ చేయించాలని సూచించారు .మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ కు రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చే విధంగా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పనిచేయాలని, రాజకీయాలకు అతీతంగా, సామాన్యులకు అండగా ఉంటూ, ప్రజా సమస్యల్ని ప్రభుత్వానికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయంగా పనిచేయాల్సిన బాధ్యత నూతన కమిటీ భుజస్కంధాలపైన ఉందని ఆయన స్పష్టం చేశారు. సమాజ హితమైన వార్తల పైన దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ చారి, ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, కోశాధికారి యాదయ్య, ఉపాధ్యక్షులు చింతకాయల వేంకటేశ్ , ధరణి, సంయుక్త కార్యదర్శులు సతీష్ కుమార్, కృష్ణ, మణి ప్రసాద్, ఇసి సభ్యులు రవి కుమార్, రామకొండ, షాబుద్దిన్, అహాద్ సిద్ధికి, బ్యూరో ఇంచార్జులు ఆంధ్రజ్యోతి రవీందర్ రెడ్డి, సాక్షి కిషోర్ కుమార్, సూర్య శివకుమార్, నమస్తే తెలంగాణా వేంకటేశ్వర్ రావు, మన తొలి వెలుగు మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్





**నాగర్ కర్నూల్, మే 11 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం పనులను జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి,అదనపు కలెక్టర్లు దేవ సహాయం అమరేందర్లతో కలిసి పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రజల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం %=ాఖీ=% పట్టా ఉన్న పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు చేయూత నందించడం కోసం బోరు బావి తవ్వించి నీటి సదుపాయం కల్పించడం,సౌర విద్యుత్ ద్వారా పంపుసెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించడం, రైతుల భూముల్లో పండ్ల తోటలు పెంచి వారికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.మే 18 తేదీన ప్రారంభించనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకానికి సంబంధించిన పనులను సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టినట్లు తెలిపారు.భూగర్భ జల అధికారులు సూచించిన ప్రాంతాల్లో బోరు బావులు తవ్వించడం జరుగుతుందని వెంటనే సౌర విద్యుత్ ద్వారా బోరుబావులకు పంపు సెట్లను ఏర్పాటు చేస్తామని,రైతులకోసం పండ్ల తోట మొక్కలను సిద్ధం చేస్తున్నామన్నారు.కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్.డి.వో మాధవి,గ్రౌండ్ వాటర్ ఎడి దివ్య జ్యోతి, డి.టి.డి.వో ఫిరంగి,డిపిఒ మోహన్ రావు,జిల్లా ఉద్యానవన అధికారులు వెంకటేశం, జగన్,ఐటిడిఏ అధికారి జాఫర్,అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు,ఆర్ బి డి.ఈ జలంధర్,ఎంపిడిఓ, తహసిల్దార్ శైలేంద్ర,ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**నంగునూరు (ప్రజా జ్యోతి):** నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ రాళ్లబండి వెంకట రమణ చారి,ఆలయ కమిటీ సభ్యుల అధ్వర్యంలో జరుగుతున్న శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి పూర్ణ కుంభం మేళ తాళాలు వేదమంత్రోచ్చారణ లతో ఘనంగా స్వాగతం పలికారు.భక్తుల కులాహలం ఆధ్యాత్మిక శోభ నడుమ సీతారాముల కల్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి రోజున జరిగే శ్రీ చింతల రామచంద్రస్వామి బ్రహ్మోత్స వాలలో పాల్గొనడం సంతోషం పుణ్య దంపతులైన సీతారాముల శు భాశీస్సులతో అందరి మనసులు ఎప్పుడు మంచి ఆలోచనలతో ఉండాలని ఆశిస్తూ.. సీతారాముల జీవితం ఆదర్శప్రాయం అని నిజాయితీ సన్మార్గానికి నిలువెత్తు నిదర్శమని అని తెలిపారు. అనంతర గ్రామ ప్రజలు నాయకు వంగ రాజేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాళ్లబండి వెంకట రమణ చారి, మాజీ ఎంపీటీసీ పుప్పాల నారాయణ, మాజీ సర్పంచులు నాయిని రవీందర్ రెడ్డి, నార్లపురం శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ శనిగరం బాబు, మండల ఉపాధ్యక్షులు అప్పల శేఖర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు కూచన్ విక్రమ్, నాయకులు పరకాల ప్రశాంత్ గౌడ్,నాగిళ్ల చంద్రశేఖర్ గౌడ్, చేర్యాల బాల్ నర్సింలు,మహేష్ చారి,రవి,నార్లపురం భాను,గట్టు మహేష్, మిట్టపల్లి బాలరాజు, కొత్వాల్ శేఖర్,ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు





## శ్రీరాముడు ప్రపంచానికే ఆదర్శనీయుడు

**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**

**నంగునూరు( ప్రజా జ్యోతి):** శ్రీరాముడు యావత్ ప్రపంచానికే ఆదర్శ పూజనీయుడని మెదక్ బిజెపి ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో దేవుని నర్మెటగా ప్రసిద్ధి చెందిన నర్మెట గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆదివారం పాల్గొన్నారు. సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ళబండి వెంకటరమణాచారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీకి స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ఎంపీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం అర్చకులు ఎంపీకి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు మానవునిగా జన్మించి ఉత్తమమైన మానవ, కుటుంబ విలువలు పాటించాడని తెలిపారు. పెద్దల పట్ల గౌరవంతో మెదిలి లోకానికి ఆదర్శప్రాయుడైన పాలకుడిగా మిగిలారన్నారు. తండ్రి మాట జవ దాటకుండా, గురువుల మాట గౌరవించి రాక్షస సంహారం చేసి దేవునిగా నిలిచాడని చెప్పారు. రామాయణం కుటుంబ విలువలతో పాటు, అన్నదమ్ముల అనుబంధం తెలుపుతుందని చెప్పారు. నాడు సీతమ్మ కన్నీళ్లు రావణ సంహారానికి కారణమైందన్నారు. నేడు పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో నుదుటి సింధూరాన్ని కోల్పోయిన 26 మంది మహిళల కన్నీరు ఉగ్రవాదం నిర్మూలనకు కారణమవుతుందని చెప్పారు. శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత సైన్యం పాకిస్తాన్ ముష్కరులకు సరైన గుణపాఠం చెబుతుందని పేర్కొన్నారు. నర్మెట లోని శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్ర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, బీజేపీ నాయకులు వాసరి యాదమల్లు, పరకాల తిరుపతిరెడ్డి, జ్యోతి రెడ్డి,చౌడుచర్ల వెంకటరామిరెడ్డి, పప్పు సురేందర్ రెడ్డి, కరుణాకర్, తిరుపతి రెడ్డి, రజనీకర్ రెడ్డి, కిషోర్, కలకుంట్ల స్వామి, నార్లపురం ఎల్లయ్య, అనిల్, నరేశ్, మాజీ ఎంపీటీసీ లు పుప్పాల నారాయణ, శనిగరం బాబు, మాజీ సర్పంచులు నార్ల పురం శ్రీనివాస్, నాయిని రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాళ్లబండి వెంకట రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి భరోసా

**జహీరాబాద్ మే 11( ప్రజా జ్యోతి న్యూస్) :** సీఎంఆర్ఎఫ్ పేదల వైద్యానికి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున జహీరాబాద్ టౌన్ ఆదర్శ నగర్ కాలనీ వారి గెస్ట్ హౌస్ లో జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామానికి చెందిన యం. బస్వరాజు (లబ్ధిదారుడు) తనయుడుకి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలు డబ్బులు లేక కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు తీసుకోవ డానికి ఉన్న ఇబ్బందులు తొలగించి వారిని ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ తోడ్పాటు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 2001-2002 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**నంగునూరు( ప్రజా జ్యోతి ):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంగునూరు లో 2001 2002బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము నంగునూరు గ్రామంలో పదవ తరగతి పూర్తయిన తర్వాత మళ్లీ(23 )సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలన్నారు. త్రిమూర్తులు అంటే తల్లి తండ్రి గురువు అన్నారు. మేము గురుదక్షిణ కింద వారికి ఏమిచ్చినా కాని వారు రుణం తీర్చుకోలేమని తెలిపారు ప్రతి వ్యక్తి తన జీవితంలో కత్తిపోటు తప్పిన గాని కలంపోటు తప్పదన్నారు. ఒక చిన్న అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ దేశ అత్యున్నత పదవి అయిన ప్రధాని రాష్ట్రపతి వరకు ఎవరైనా పాఠశాలకు వెళ్లకుండా గురువుల చేత విద్య బుద్ధులు అభ్యసించకుండా సాధించలేమన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అలాంటి గొప్ప ఉపాధ్యాయులు మాకు దొరకడం ఎంతో అదృష్టమని అన్నారు మాకు తల్లిదండ్రులు జన్మనిచ్చి ఈ ప్రపంచానికి పరిచయం చేస్తే మేము ఇంత గొప్ప స్థాయికి ఎదగడానికి మా గురువులే కారణమన్నారు. జీవితాంతం మా గురువులకు రుణపడి ఉంటామని వారిని ఎల్లవేళలా గుర్తించుకుంటామని తెలియజేశారు. అలాగే గురువులు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు తమ కంటే ఉన్నత స్థాయికి ఎదిగితే దానికి మించిన గురుదక్షిణ లేదన్నారు. విద్యార్థులదరూ గొప్ప స్థాయికి ఎదిగి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 2001-2002 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ ఎల్లమ్మ జాతరకు సర్వం సిద్ధం

**భక్తుల కల్పవల్లిగా రేణుక ఎల్లమ్మ**

**వైశాఖ పౌర్ణమి నుండి జేష్ఠ పౌర్ణమి వరకు జాతర**

**తెలంగాణలోనే అమ్మవారికి, స్వామివారికి బాసికాలు కట్టే ఆచారం**

**ఒడి బియ్యం, పట్నాలు వేయడం ఆనవాయితీ**

**హుస్నాబాద్, మే 11 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం కాకతీయుల కాలంలో నిర్మించబడింది. ఆలయ సమీపంలో గల చెరువుకు ఎల్లమ్మ చెరువు అని పేరు వచ్చింది. కాకతీయులకు కుల దైవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు పూజలు అందుకుంది. తదుపరి సర్వాయి పాపన్న పునర్నిర్మాణం చేశాడని చెప్పుకుంటారు.



శ్రీ రేణుక దేవాలయం- హుస్నాబాద్ టౌన్ సిద్దిపేట జిల్లా

ముందుగా పూరి గుడిసె తరువాత గూన పెంకతో తర్వాత హుస్నాబాద్ గౌడ పెద్దమనుషుల ఆధ్వర్యంలో దేవాలయం పునర్నిర్మాణం చేయడం జరిగింది. దేవాలయం 2003 సంవత్సరంలో దేవాదాయ శాఖ పరిధిలోకి రావడం జరిగింది. శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర వైశాఖ పౌర్ణమి నుండి జేష్టపౌర్ణమి వరకు నెలరోజులపాటు జాతర జరుగుతుంది. ముఖ్యంగా అమ్మవారికి, స్వామివారికి బాసికాలు గౌడ కులస్తులు కట్టడం జరుగుతుంది. జాతర ముగింపు రోజు బాసికాలు విప్పడంతో జాతర ముగుస్తుంది. దుష్టశక్తుల పాలిట మహాకాళికగా, కోరికలు తీర్చే కొంగు బంగారంగా హుస్నాబాద్ ఎల్లమ్మను కొలుస్తారు. పట్నాలు వేసే భక్తులు తమ బంధుమిత్రులతో కలిసి భోజనాలు పెట్టి పండగ చేస్తారు. బోనాలు చేయడం సాంప్రదాయంగా వస్తుంది. అదేవిధంగా ప్రతి ఇంటి నుండి అమ్మవారికి ఒడి బియ్యం పోయడం జరుగుతుంది. సంతానం ఉద్యోగాల కోసం ఆరోగ్యం కోసం ముడుపులు కట్టడం జరుగుతుంది. జాతర మొత్తం కూడా సుమారు లక్ష మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శిస్తారు. ప్రతి మంగళ, ఆది, శుక్రవారంలో అత్యధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శిస్తారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లలో మంచినీటి సౌకర్యం గ్రౌండ్లో మినరల్ ప్లాంట్ ఏర్పాటు అదేవిధంగా 4 మినీ ట్యాంకులు కలవు. వంటలు చేసుకోవడానికి చలువ పందిరి ఏర్పాటు చేయడం జరిగింది. పార్కింగ్ ఏర్పాటుకు ప్రత్యేక స్థలమును ఏర్పాటు చేయడం జరుగుతుంది. వేసవి కావడంతో భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తిన హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుంది. విద్యుత్



అలంకరణతో దేవాలయాన్ని శోభాయమనంగా ఉంటుంది. పోలీస్ వారి ఆధ్వర్యంలో శాంతిభద్రతలు పర్యవేక్షిస్తారు.

**అత్యంత వైభవంగా ఎల్లమ్మ జాతర:**

శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం హుస్నాబాద్ లో సోమవారం ఉదయం 10 గంటలకు శ్రీ రేణుక ఎల్లమ్మ-జమదగ్ని మహాముని కళ్యాణం నిర్వహించబడును. మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం కళ్యాణం, మంత్రపుష్పం నిర్వహించబడును. శ్రీ అమ్మవారి కథ సిద్దయాగం కథ నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం బండ్లు తిరుగుటతో జాతర ప్రారంభమై తేదీ జూన్ 11న జాతర ముగుస్తుంది. అదేవిధంగా కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరై అమ్మవారికి 6 కిలోల వెండి తొడుగులు సమర్పించనున్నట్లు ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు పరమేశ్వర శర్మ వెల్లడించారు.





## పలు వివాహ వేడుకలకి హాజరైన

**జహీరాబాద్, మే 11( ప్రజా జ్యోతి న్యూస్):** రంజోల్ శుభం కన్వెన్షన్ లో జరిగిన రంజోల్ గ్రామ వాస్తవ్యులు మాజీ యం.పి.టి.సి మొటాటి రాంరెడ్డి గారి మేన అల్లుడు మధుకర్ రెడ్డి - మిధున గార్ల వివాహ వేడుకకి, సజ్జారావ్ పేట తాండాలో జరిగిన జాడి మల్కాపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ తనయుడు దిగంబర్-సంగీత వివాహ వేడుకకి, పి వి ఆర్ ఫంక్షన్హల్లో జరిగిన జాడిమల్కాపూర్ వాస్తవ్యులు శ్రీకాంత్ రెడ్డి - అరుణ వివాహ వేడుకకు మరియు ఔరంగానగర్ వాస్తవ్యులు సిద్దప్ప కుమార్తె వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరుల ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి వారితో పాటు జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జమిలాలోద్దీన్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి,మాజీ యం.పి.పి గుండారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, నథానెయల్, నర్సింహా యాదవ్, ఇమామ్ పటేల్,జెట్టేప్ప మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 11 :** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ శర్మ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివసత్తుల పూనకాలు శ్రీ నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిళ భక్తులు ముడుపులు కట్టారు ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మృతి చెందిన స్నేహితుడికి ఆర్థిక సహాయం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 11:** మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాళ్లంతా కలిసి చదువుకున్నారు 98కు- 99 ఎస్ఎస్సి బ్యాచ్ ఈమధ్య తమ తోటి మిత్రుడు మండల పరిధి తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిల్లి మల్లేష్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు విషయం తెలుసుకున్న పదవ తరగతి మిత్ర బృందం వాట్సాప్ ద్వారా గ్రూపులో చాటింగ్ చేసి ఆడపిల్లలు గల మల్లేష్ కి అండగా నిలవాలని సదుద్దేశంతో మిత్రులంతా ఒకటై వారి కుటుంబానికి ఆదివారం మల్లేష్ స్వగృహానికి వెళ్లి ఆర్థిక సాయం 55 వేల రూపాయలు నగదును మల్లేష్ భార్యకు అందజేశారు . సుమారు 26 ఏళ్ల క్రితం చదువుకున్న మిత్రుడు కోసం ఒకటిగా చేరి ఆర్థిక సాయం చేయడానికి పలువురు అభినందించారు స్నేహమంటే విందులు వినోదాలే కాదు ఆపదలో కూడా కుటుంబాలకు అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించిన 98కు- 99 10వ తరగతి బ్యాచ్ని పలువురు అభినందించారు. అమరేందర్ రెడ్డి , జి రాజు, ముస్తాక్, సిహెచ్ జగన్ ,రాములు, నాయక్, విశ్వనాథం, మల్లేశం,దస్తగిరి,రాజు కృష్ణ,అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా రాత్రి వేళల్లో మట్టి రవాణా...





**మనోహరాబాద్, మే 11( ప్రజా జ్యోతి ):** మండలంలోని కొండాపూర్ డి జి ఐ ఐ సి పారిశ్రామికవాడలో ప్రభుత్వ భూముల నుంచి అనుమతి లేకుండా యదేచ్ఛగా మట్టి దొంగలు అక్రమ రవాణా చేస్తుంటే. అధికారులు మాకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్లాట్ నెంబర్ 18 19 అందులో పరిశ్రమ ఏర్పాటు కొరకు ప్రభుత్వ భూముల నుంచి అర్ధరాత్రి పూట అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు. లక్షలు గడిస్తూ అక్రమ మట్టి దొంగలుగా మారారని ప్రజలు వాపోతున్నారు. శనివారం అర్ధరాత్రి పరిశ్రమలకు అనుకూలం ఉన్న ప్రభుత్వ భూములనుంచి అనుమతులేని అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు. కానీ అధికారులు మాత్రం నిద్ర మత్తు వీడకుండా మహా ప్రసన్నాలకు అలవాటు పడ్డారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ మట్టి దొంగలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండలంలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010-11 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని గావించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ అప్పటి తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులంతా పలు సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు పాడుతూ అందరినీ అలరించారు. అప్పటి ప్రధానోపాధ్యాయులైన ధనంజయ గౌడ్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, నాగయ్య, వీరాజ్ రెడ్డి, ప్రవీణ, సుమిత్ర, యాదగిరి, విద్యా వాలంటీర్లను శాలువాలతో సన్మానించారు. ఇందులో పూర్వ విద్యార్థులు అక్షయ్ యాదగిరి, శ్రీనివాస్, కుమార్, మంజుల, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు

**కొల్చారం ప్రజా జ్యోతి:** మండల కేంద్రమైన కొల్చారం లో గ్రామకంఠం లో ఉన్న దుర్గమ్మ పోచమ్మలకు ఆదివారం ఘనంగా బోనాలను సమర్పించారు. ఐదవ వార్షికోత్సవం సందర్భంగా కొల్చారం గౌడ సంఘం ఆధ్వర్యంలో అందంగా పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలు ధరించిన మహిళలు బోనం నెత్తిపై పెట్టుకొని ప్రధాన వీధుల్లో గుండా ఊరేగిస్తూ అమ్మ దీవించు తల్లి అంటూ దుర్గమ్మ పోచమ్మలకు నైవేద్యంతోపాటు బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమా రాజాగౌడ్,మాజీ ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్, రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్, ఉపేందర్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, యాదగౌడ్,దుర్గ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, రాజా గౌడ్, రాజేందర్ గౌడ్,శేఖర్ గౌడ్, కిరణ్ గౌడ్, నారా గౌడ్ ,శేఖర్ గౌడ్,పాపా గౌడ్, కిరణ్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రామా గౌడ్,శివకుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ గణేష్ గౌడ్, కృష్ణ గౌడ్,ప్రతాప్ గౌడ్, క్రాంతి గౌడ్, దక్షిత్ గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బొజ్యా నాయక్ తాండలో ఎమ్మెల్యే చెరువుతో మంచినీటి బోరు ఏర్పాటు



బషీరాబాద్ మే 11 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం బొజ్యానాయక్ తండలో నీటి సమస్య ఉందని బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ శాంతి గోపాల్ తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి బోరు మంజూరు చేయడం జరిగింది. సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు శాంతి గోపాల్ కొబ్బరికాయ కొట్టి బోరు ప్రారంభించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బొజ్యా నాయక్ తండావాసులకు అడిగిన వెంటనే బోర్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు నీటి సమస్య త్వరగా పరిష్కారం అయ్యేందుకు కృషి చేసిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులచ్య, సేవ్య, గొబ్య, శంకర్ కిషన్ ,రవి, బుజ్జి బాయ్ ,సుమిత్ర, లక్ష్మి , సుశీల, భాయ్, యువకులు రాము, రవి, విట్టల్, హనుమంత, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ద్విచక్ర వాహనం ఢీ ఇద్దరికీ గాయాలు

**-మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలింపు**

తాండూర్ మే 11ప్రజా జ్యోతి: తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ సమీపంలోని చించోళ్లి ప్రధాన రోడ్డు మార్గంలో ఎదురెదురుగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు కరన్ కోట్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను 108 అంబులెన్సు లో తాండూరులోని జిల్లా ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ వైపుకు వస్తున్నటువంటి ద్విచక్ర వాహనం తాండూర్ నుండి అల్లాపూర్ వైపుకు వెళ్తున్నటువంటి ఆటో నంబర్ టీ జి 34 టీ 3406 గల రెండు వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీ కొనగ ద్విచక్ర వాహనం నంబర్ ఎపి 09 సి ఎన్ 9939 పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు షేక్ నిజాముద్దీన్,ఖాజా మియా లతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న చిన్న పాపకు గాయాలు అయినట్లు చెప్పారు. తీవ్ర గాయాలకు గురైన ఇద్దరి వ్యక్తులను తాండూరు జిల్లా ఆసుపత్రి కి తరలించగా అక్కడి వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించాల్సిందిగా సూచించినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొడంగల్ మే 11 ప్రజా జ్యోతి న్యూస్ : కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం బాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో ఒక్కటై కలుసుకున్నారు, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన దాదాపు 35 మంది పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు, దాదాపు 25 సంవత్సరాల క్రితం విడిపోయి మళ్లీ కలుసుకోవడంతో స్నేహితులు, ఉపాధ్యాయులు పరస్పరం పలకరింపులతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి, ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకొని సంబరపడ్డారు, తమ తోటి మిత్రుల ఉన్నతికి పులకించి పోయారు, అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపారు, పోటాపోటీగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు, అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులైన లింగప్ప, హెచ్. భాను ప్రకాష్, ప్రహ్లాద రావు, సత్యనారాయణ లను ఘనంగా పూలమాల, శాలువా, మెమొంటోలతో సత్కరించి పాదాభివందనం చేశారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆ రోజుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు, ప్రపంచంలో అన్నిటికన్నా మానవ సంబంధాలు గొప్పవని, వాటిలో స్నేహం అనేది వెలకట్టలేనిదని పేర్కొన్నారు, పూర్వపు విద్యార్థులు ఇలాంటి వేదికను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు, పూర్వపు విద్యార్థులు జి. రామకృష్ణారెడ్డి, మోహన్. ఎ. వెంకట్, భీమయ్య, ఎం.భీమ్ రెడ్డి,వీరప్ప, శ్యామ్ సుందర్ లు మాట్లాడుతూ గురువులు చూపిన మంచి మార్గంలో పయనించడం వల్ల నేడు జీవితంలో స్థిరపడ్డామని చెప్పుకొచ్చారు, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, అనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్. రఫీ. వేణు. జంబులప్ప. నాగేష్. శరణమ్మ. అరుణ జ్యోతి. నర్సమ్మ. పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

పడుతున్నారు.ప్రజా పాలన కార్యక్రమాలకు సంబంధించిన అప్లికేషన్ లు చేయాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ఏపనినైనా చేసుకోవాలంటే ఒక్క రోజు సమయం వృధా అవుతుందని ప్రజలు అంటున్నారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన సరైనసంబంధిత ధ్రువపత్రాలు ఆధార్ కుల,ఆదాయ లాంటి ధ్రువపత్రాలు సమయంలో అందక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకొని ప్రజలకు మీ సేవ కేంద్రాని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగా ఉన్న ఈ ప్రాంతలలో మీ సేవ లేకపోవడం బాధాకరమన్నారు.ప్రజల సౌకర్యార్థం కోసం మీ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ విద్యార్థులకు రైతులకు న్యాయం జరగాలంటే అన్ని సౌకర్యాలు కలిగిన నాగసముందర్, నాగారం,మోమిన్ కలాన్ గ్రామాలలో మీ సేవా ఏర్పాటు చేయాలని ప్రజలు అంటున్నారు.గత సంవత్సరం ధారూర్ మండల పరిధిలోని నాగ సముందర్,నాగారం,మోమిన్ కాలాన్ గ్రామాలకు మీసేవ కేంద్రాలు మంజూరు కావడంతో గ్రామాల నుండి సుమారు 5-6 మంది యువకులు దరఖాస్తులు చేసుకున్నారు.ఐకెపి ఆధ్వర్యంలో మండలానికి మూడు మీసేవ కేంద్రాలు మంజూరు కాగా సీఎస్సీలు మీసేవ లాగిన్ కూడా మాకే ఇవ్వాలని కోరడంతో నిలిచిపోయినట్లు తెలుస్తుంది.ప్రజా ప్రభుత్వం చొరవ తీసుకొని నిరుద్యోగ యువతకు నిలిచిపోయిన మూడు మీ సేవ సెంటర్ లను కేటాయించాలని యువకులు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## స్థానిక సమరంలో మొగ్గు చూపుతున్న యువత

మహబూబ్నగర్ : స్థానికతకు సర్కార్ సై??తెరపైకి పంచాయతీ పోరు సమజిక న్యాయం దిశగా కులాల వర్గీకరణ రిజర్వేషన్ల ప్రక్రియ ముగియడం తో జూన్ లో సర్కార్ స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ దీపావ ళ్లిల్లో మాజీలపై మనసు విరుగుతోందా. ఉమ్మడి జిల్లాల్లో కొత్త తరం ప్రాతినిధ్యానికి ఉమ్మడి జిల్లాల్లో పాతవారికి నో ఛాన్స్ కొత్తవారికి క్లియరెన్స్ ఇస్తున్నారు సగటు ఓటర్లు, ఉమ్మడి జిల్లాలో పాత వారి పాలనపై మనసు విరిగిందా? పాత వారి పంచాయతీలపై పెరిగిందా వారంతా రొటీన్ రోల్ మోడల్స్ కాదంటు న్నారు సగటు ఓటర్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా, ఉమ్మడి జిల్లాలోని 76 మండలాల పరిధిలో 1684 పైగా గ్రామపంచాయతీలు ఉన్నాయి. రాష్ట్ర సర్కార్ త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ రెండు మాసాల్లో రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. జూన్ మూడవ వారంలో సర్పంచి ఎన్నికల నిర్వాలకు సర్వం సిద్ధమవుతుందని విశ్వసినీయ సమాచారం. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం ఏ క్షణంలోనైనా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీకి సిద్ధమైతే అనే ఉత్కంఠలో ఉన్నారు ఆశావాహులు. మహబూబ్నగర్ నారాయణపేట జోగులాంబ గద్వాల వనపర్తి జిల్లాలు గా, ఉమ్మడిగా ఉన్న రాజకీయ %నేపథ్యం విరిగిపోయిన తర్వాత ఉమ్మడి పాలను సమీకరణాలు మారి భిన్నంగా పోయాయి. ఇందుకు నిదర్శనమే ఇటీవల పాలమూరు జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు.

## డబ్బు కొట్టు.. సిలిండర్ పట్టు

జడ్చర్ల : జడ్చర్ల పట్టణంలో గత కొన్ని సంవత్సరాల నుండి బ్లాక్ మార్కెట్లలో డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం జోరుగా సాగుతున్నదని, కమిషన్లకు ఆశపడిన సివిల్ సప్లై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు జడ్చర్లలో వెల్లువెత్తుతున్నాయి. పురపాలిక పట్టణ పరిధిలో జాతీయ రహదారులపై ఉన్న అనేక రెస్టారెంట్లు, పెద్ద పెద్ద హోటల్లో కమర్షియల్ సిలిండర్లకు బదులుగా డొమెస్టిక్ సిలిండర్ లను బహిరంగానే వినియోగిస్తున్న అధికారులు మాత్రం వారిపై ఇలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రెస్టారెంట్లలో నిత్యం పదుల సంఖ్యలో డొమెస్టిక్ సిలిండర్లను వాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా ఆరోపణలు అధికమయ్యాయి. కావేరమ్మపేట పరిధిలో జాతీయ రహదారి 167 పై కొంతమంది దుకాణదారులు డొమెస్టిక్ సిలిండర్లను తమ షాపుల ముందు ఉంచి అంగట్లో సరుకుల మాదిరిగానే అమ్ముతున్న అధికారులు మాత్రం అవేవీ పట్టించుకోవడం లేదు. జడ్చర్ల పురపాలక పట్టణం, గ్రామాలలో ఈ తంతు వేరే లాగా ఉంది. ఈ సబ్సిడీ సిలిండర్లు నిజమైన హక్కుదారుల చేతికి చేరకముందే మధ్యవర్తుల తంత్రాలలో చిక్కుకు పోతున్నాయి. రికార్డుల ప్రకారం హక్కుదారుల పేరు మీద సిలిండర్లు డెలివరై వారి ఇంటికి చేరకుండా పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు నిత్యం వినిపిస్తూనే ఉన్నాయి. సబ్సిడీ కూడా వారికి చెందుతుంది కానీ గ్యాస్ కుండ అమ్ముకునేది మాత్రం వేరే వ్యక్తులు కొంతమంది సబ్సిడీ సిలిండర్స్ ను తీసుకొని అధిక ధరలకు హోటళ్లకు, టీ స్టాళ్లకు, రెస్టారెంట్లకు సరఫరా చేస్తున్నారు